పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

● ఎస్పీ రాహుల్ హెగ్డే

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, జనవరి 24 : పనిలో నైపుణ్యంతో టీమ్‌గా పని చేసి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ రాహుల్ హెగ్డే సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో జరిగిన కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్ కేసులు, కోర్టు విధులు, కేసుల్లో శిక్ష అమలు, క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ అప్‌లోడ్, పెట్టీ కేసులు, ఈ చలాన్, రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్ అప్‌డేట్ వంటి అంశాలపై చర్చించి సూచనలు చేశారు. మహిళా సంబంధిత కేసుల్లో ముఖ్యంగా మిస్సింగ్ కేసుల్లో అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, ప్రకాశ్, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు రాజేశ్, మహేశ్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, సీఐలు శివశంకర్, రాజశేఖర్, మురారి, రాము, వీరరాఘవులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే బాలికల భవిష్యత్‌కు బాటలు

● ఎంపీపీ పార్వతి

మఠంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతీకొండానాయక్

మఠంపల్లి, జనవరి 24 : విద్యతోనే బాలికల ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాటలు పడుతాయని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ వేడుకలకు ఎంఈఓ చక్రూనాయక్, ఎంపీడీఓ జానకి రాములుతో కలిసి హాజరై మాట్లాడారు. బాలికలను సురక్షితమైన వాతావరణంలో స్వేచ్ఛగా, హాయిగా ఎదిగే అవకాశాలు కల్పించాలన్నారు. హింస, వివక్ష, వేధింపులు లేని సమాజం కోరుకుంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, డాక్టర్లు సుధాకర్, నాగేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మండలంలోని గాంధీనగర్ తండాలో గల కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు డ్రాయింగ్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆత్మకూర్.ఎస్ : లింగ వివక్షత చూపరాదని ఎంఈఓ ధారాసింగ్ అన్నారు. మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలికలంతా మంచి చదువులు చదివి సమాజంలో ముందుండాలన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

● ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, జనవరి 24 : ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్‌పై ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-2025 వార్షిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అందిస్తున్న నిధులతో అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ 9 థీమ్స్‌లలో ప్రతి గ్రామ పంచాయతీని ఎంపిక చేయడం జరిగిందని, ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలను మండల సర్వసభ్య సమావేశంలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, జడ్పీటీసీ జీడి భిక్షం, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.


సిరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు

సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయం

● ఎంపీపీ జ్యోతీమధుబాబు

నడిగూడెం, జనవరి 24 : సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ అభివృద్ధిలో ప్రధానమైనదని వ్యవసాయమని, వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే విధంగా రైతులను చైతన్యం చేయాలని కోరారు. అనంతరం ఆదర్శ రైతులు వాసి కర్ల శేషుకుమార్, మారిశెట్టి నరసింహారావు, నాగిరెడ్డి వెంకట్‌రెడ్డిను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బానాల కవితానాగరాజు, తాసీల్దార్ హేమమాలిని, ఏఓ రాజగోపాల్, సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపి, సర్పంచులు గడ్డం నాగలక్ష్మీమల్లేశ్ యాదవ్, దేవబత్తిని వెంకటనర్సయ్య, ఎంపీటీసీ గుండు శ్రీను పాల్గొన్నారు.

సమతుల ఆహారాన్ని తీసుకోవాలి

నడిగూడెం : ప్రతి వ్యక్తి సమతుల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీపీ జ్యోతిమధుబాబు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అనిమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 13 నుంచి 17 ఏండ్ల లోపు విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మీప్రసన్న, హత్యా నాయక్, సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత


బీమా చెక్కు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్

నేరేడుచర్ల, జనవరి 24 : నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఓంగోజు శేఖర్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ నాగంగ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు బాధిత కుటుంబానికి అందజేశారు. పట్టణంలోని మిర్యాలగూడ-కోదాడ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో అది తెలియక రోడ్డు దాటుతున్న సమయంలో శేఖర్ దానికి తగలడంతో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును అందజేసినట్లు వారు తెలిపారు. అలాగే డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి సొంతంగా రూ.2 లక్షలు సాయం అందజేసి శేఖర్ తల్లి అరుణ పేరుమీద స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేయించినట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, జనవరి 24 : ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అన్ని శాఖల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమేశ్‌చారి, తాసీల్దార్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ అంజలి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిఖిల ఇంటి ఎదుట రహదారిపై ఆందోళన చేస్తున్న దళిత మహిళలు

దళిత చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం వెనక్కి తీసుకోవాలి

● కౌన్సిలర్ నిఖిల ఇంటి ముందు దళిత మహిళల బైఠాయింపు

బొడ్రాయిబజార్, జనవరి 24 : సూర్యాపేట మున్సిపాలిటీ చరిత్రలో ఓ దళిత మహిళా చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టడం అగ్రవర్ణాలకు దళితుల పట్ల, మహిళల పట్ల ఉన్న వివక్షతను తెలియజేస్తున్నదని మాల మహానాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ అన్నారు. దళిత, మహిళా చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత మహిళలు చైర్మన్ రేసులో ఉన్న 31వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలాదిలీప్‌రెడ్డి ఇంటి ముందు పెద్ద ఎత్తున బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అన్నపూర్ణ నాలుగేండ్ల కాలంలో ఎలాంటి అవినీతి లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించినట్లు చెప్పారు. అవిశ్వాసాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో అవిశ్వాసానికి మద్దతు పలికే ప్రతి కౌన్సిలర్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో దళిత మహిళా సంఘాల నాయకులు రజిని, జయమ్మ, భానుశ్రీ, విజయ, నీలమ్మ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

● రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్

సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్

కోదాడ టౌన్, జనవరి 24 : చైతన్యవంతమైన ఆలోచనతో ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ అన్నారు. బుధవారం కేఆర్ఆర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగం-ఓటు ప్రాధాన్యత అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాయితీగా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగు, రిటైర్డ్ ఇంటర్ విద్యాధికారి రాజారాంసింగ్, నిర్మల, అధ్యాపకులు సైదమ్మ, ఎస్ఎం.రఫీ, రిటైర్డ్ హెచ్ఎం ప్రకాశ్, రిటైర్డ్ సైనికాధికారి రమేశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై విచారణ చేయాలి

● ప్రజాపంథా నాయకులు

బొడ్రాయిబజార్, జనవరి 24 : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని దానికి కారకులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అభిల్, ఇప్ట్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, పార్టీ డివిజన్ నాయకులు వీరబోయిన రమేశ్, సయ్యద్, సూరం రేణుక పాల్గొన్నారు.

సాగర్ నుంచి నీటిని విడుదల చేయాలి : సీపీఎం

చిలుకూరు, జనవరి 24 : తాగు, సాగు నీటి కోసం ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మేదర మెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం డిప్యూటీ తాసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జె నర్సింహరావు, వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, మండల నాయకులు నాగేటిరాములు, బత్తిని వెంకటయ్య, యగ్గడి లింగయ్య, నారసాని వెంకటేశ్వర్‌రావు, వీరస్వామి, మల్లయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రజా అవసరాలకు అనుగుణంగా మున్సిపల్ బడ్జెట్

● కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

సూర్యాపేట, జనవరి 24 : మున్సిపాలిటీలు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపల్ బడ్జెట్లు వాస్తవాలకు దగ్గరగా ఉండాలన్నారు. ప్రజల అవరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్, వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, మురుగు నీటి శుద్ధి కేంద్రాలు, వైకుంఠధామాలు, ఆధునిక ధోబీఘాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేసి పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్లు రామనుజులరెడ్డి, వెంకటేశ్వర్ నాయక్, దండుశ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్‌కు గవర్నర్ చేతుల మీదుగా అవార్డు

శాసనసభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించినందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఉత్తమ అవార్డును గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా గురువారం అందుకోనున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కూకట్‌పల్లిలో గల జేఎన్‌టీయూలో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును స్వీకరించనున్నారు.

పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ, జనవరి 24 : రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మతో కలిసి పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులను ఏ,బీ,సీ గ్రూపులుగా విభజించి వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం, విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సుజాత, స్వరూప, రేణుక, పద్మ, స్వాతి, ఉష పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రశాంతి

మండల సమగ్ర అభివృద్ధికి కృషి

● ఎంపీపీ ప్రశాంతి

చిలుకూరు, జనవరి 24 : మండల సమగ్ర అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్థిక సంఘం నిధులపై ఎంపీటీసీలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. 2024-2025 సంవత్సరానికి సంబంధించి మండలానికి 28లక్షల 12వేల 917రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య పాల్గొన్నారు.

చిమిర్యాల పీఏసీఎస్ అధ్యక్షుడిగా రఘుపతి

కోదాడ రూరల్, జనవరి 24 : మండలంలోని చిమిర్యాల పీఏసీఎస్ నూతన అధ్యక్షుడిగా చిమిర్యాలకే చెందిన డైరెక్టర్ కొత్త రఘుపతి, ఉపాధ్యక్షుడిగా పత్తిపాక రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన అవిశ్వాస తీర్మాన సభలో వారిని ఎన్నుకున్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎన్.పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తరవపు పాండురంగారావు, వంగవీటి రామారావుకు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థిక సాయం

నేరేడుచర్ల, జనవరి 24 : మండలంలోని మేడారం గ్రామంలో నిరుపేద కుటుబానికి లయన్స్ క్లబ్ ఆసరాగా నిలిచింది. గ్రామానికి చెందిన భీమా సైదమ్మ ముగ్గురు ఆడ పిల్లలతో కుటుంబ పోషణ భారంగా మారడంతో క్లబ్ మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి రూ.10 వేలు, సభ్యులు రూ.40 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు సీతారాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సుంకర కాంత్రి, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, రమేశ్, అంజయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

కోదాడ టౌన్, జనవరి 24 : ఆర్టీసీ బస్సులు నడిపే డ్రైవర్లు డ్రైవింగ్‌లో జాగ్రత్తగా ఉండాలని ఎంవీఐ బాబు అన్నారు. బుధవారం డ్రైవర్స్ డే కార్యక్రమంలో భాగంగా కోదాడ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. పార్కింగ్ పట్ల అజాగ్రత్తగా ఉండొద్దన్నారు. అనంతరం డిపోలో ప్రమాద రహితంగా బస్సును నడిపిన డ్రైవర్ సైదులును సన్మానించారు. డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ సైదులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎంపీడీఓ ఇందిర

నూతనకల్, జనవరి 24 : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఇందిర అన్నారు. బుధవారం మండలంలోని వెంకేపల్లి, చిల్పకుంట్ల, లింగంపల్లి, మాచనపల్లి గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు కొంపెల్లి రాంరెడ్డి, గోరుగంటి ఉషారామకిషన్, కుందెన అమ్మక్క, ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'మెరుగైన వైద్య సేవలు అందించాలి'

కోదాడ, జనవరి 24 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాయకల్ప టీమ్ హైదరాబాద్ బార్కస్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కలీం అన్నారు. బుధవారం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి హాస్పిటల్‌లో వసతుల కల్పన, ఆపరేషన్ థియేటర్, పరిసరాల పరిశుభ్రత, మార్చురీ గది నిర్వహణ, ల్యాబ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.

పారామెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించాలి

● ఆర్ఎంపీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

నేరేడుచర్ల, జనవరి 24 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు పారా మెడికల్ శిక్షణ తరగతులు నిర్వహించాలని రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్(ఆర్ఎంపీ) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన నేరేడుచర్ల, పాలకవీడు మండలాల గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ తరగతులను నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుణగంటి వెంకన్న, క్రమ శిక్షణ సంఘం అధ్యక్షుడు వెంటప్పయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు మన్సూర్ అలీ, నేరేడుచర్ల, పాలకవీడు మండలాధ్యక్షులు ఉపేందర్, పిచ్చయ్య పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులుగా జాతీయ సర్వీస్ రోడ్లు

లారీలో చెత్తను సర్వీస్ రోడ్డు పక్కన డంప్ చేస్తున్న దృశ్యం

కోదాడ రూరల్, జనవరి 24 : కోదాడ పట్టణం మీదుగా సుమారు 7 కిలోమీటర్ల వరకు విస్తరించిన 165వ నంబర్ జాతీయ రహదారిపై హుజూర్‌నగర్, మేళ్లచెర్వు ప్రధాన రోడ్ల వద్ద రెండు ప్లైఓవర్లు నిర్మించారు. కోదాడ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కోసం సర్వీసు రోడ్లు నిర్మించారు. ప్రసుత్తం ఈ సర్వీసు రోడ్లు డంపింగ్ యార్డులుగా మారాయి. పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు వ్యర్థాలను సర్వీసు రోడ్ల పక్కనే డంప్ చేస్తున్నారు. దాంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు దుర్వాసనలతో ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్ స్పందిస్తూ.. పట్టణ పరిధిలోని సర్వీసు రోడ్లతో పాటు శివార్లలోని పలు కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి చెత్త డపింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక నిగా విభాగం ఏర్పాటు చేసి గస్తీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

వడ్డెర మట్టి పనివారల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా విజయ్

బొడ్రాయిబజార్, జనవరి 26 : సూర్యాపేట డివిజన్ వడ్డెర మట్టి పనివారల సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా శివరాత్రి విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఆ సంఘం భవనంలో మాజీ అధ్యక్షుడు కుంచం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా బొంత శ్రీను, ప్రధాన కార్యదర్శి-గుంజ రాజు, కోశాధికారి-గుంజ చినరాజు, గౌరవాధ్యక్షుడు-కుంచం వెంకన్న, ఆర్గనైజర్-సూర వెంకన్న, సహాయ కార్యదర్శులు-కుంచం రమేశ్, శివరాత్రి శ్రీను, లింగయ్య, కొణిదల బాలరాజు, దండుగుల వీరస్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శివరాత్రి సాయి, ఇరగదిండ్ల వీరస్వామి, రమేశ్, శివరాత్రి రేణు బాబు, భిక్షం, వెంకన్న, శంకర్, లింగయ్య పాల్గొన్నారు.

కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలి

● రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ

నడిగూడెం, జనవరి 24 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న కిసాన్ సంయుక్త మెర్చా ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని రామాపురం, చాకిరాల, ఈకేపేట, తెల్లబెల్లి, రత్నవరం గ్రామాల్లో ర్యాలీని విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ర్యాలీకి రైతులు, కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో గీత కార్మికుల రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్ల